తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్ధిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
11 జూలై 2024
పేజీలు : 08




# రియల్ బ్రోకర్లపై కొరడా..!

## ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి 57 ఎకరాలు స్వాహాకు యత్నం

### పోలీసుల అదుపులో ముగ్గురు రియల్ ఎస్టేట్ బ్రోకర్స్

### వివరాలు వెల్లడించిన జోగిపేట సీఐ అనిల్ కుమార్



**జోగిపేట, జులై10( జనం సాక్షి):**
57 ఎకరాల భూమిని ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి భూమిని అమ్మేందుకు యత్నించిన ముగ్గురు రియల్ ఎస్టేట్ బ్రోకర్ లను అరెస్టు చేసి రిమాండ్ పంపుతున్నట్లు పోలీసులు తెలిపారు. బుధవారం జోగిపేట సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ డి.అనిల్ కుమార్ వివరాలు వెల్లడించారు. అందోలు గ్రామానికి చెందిన రిటైర్డ్ మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు నరసింహారెడ్డి, గోపాల్ రెడ్డి, అంజమ్మల పేర్ల మీద అందోలు గ్రామ శివారులో 57.22 ఎకరాల భూమి ఉంది. ఈ భూమిని వారు గత కొంతకాలంగా అమ్మకానికి పెట్టారు. భూమికి సంబంధించిన డాక్యుమెంట్ల ఆయా సెల్ ఫోన్ వాట్సాప్ గ్రూప్ లోకి వెళ్లాయి.



తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా డాక్టర్ జితేందర్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బుధవారం డిజిపి కార్యాలయంలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.
మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

## ఘనంగా జాతీయ మత్స్య కృషి వలుల దినోత్సవం

### ప్రతి గ్రామంలో మత్స్య మహిళా సంఘాలు ఏర్పాటు చేయాలి

### డిఎఫ్‌సిఎస్ చైర్మన్ వాకిటి ఆంజనేయులు



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,జులై10(జనంసాక్షి):**
జిల్లా మత్స్య శాఖ అధికారి రెహమాన్ అధ్యక్షతన బుధవారం సమీకృత కలెక్టరేట్ లోని మత్స్యశాఖ సమావేశ మందిరంలో జాతీయ మత్స్య కృషి వలుల దినోత్సవ కార్యక్రమం ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డిఎఫ్‌సిఎస్ చైర్మన్ వాకిటి ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లా సొసైటీ సభ్యులందరికీ జాతీయ మత్స్య కృషివలుల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తూ చెరువులలో చేపల పెంపకంలో సొసైటీ సభ్యులతో పాటు మత్స్య సహకార సంఘాల యువకులు పాల్గొని ఉత్పత్తి పెంచి ఆదాయ వనరులు సృష్టించాలని సూచించారు.సభ్యులు అందరూ త్వరగా ఫిషర్ మాన్ డాటాను పూర్తి చేయాలని కోరుతూ ప్రభుత్వం నుంచి వచ్చే మహిళా రుణాలను మత్స్య మహిళా సంఘాలు వినియోగించుకోవాలని అన్నారు. ప్రతి గ్రామంలో మత్స్య మహిళా సంఘాలు ఏర్పాటు చేయాలని కోరుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను, క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం చేస్తూ జిల్లాలోని 19 వేల మంది సొసైటీ సభ్యులకు అందజేయాలని అన్నారు.



## మాదక ద్రవ్యాల పట్ల అప్రమత్తం

6లో..

### నోడల్ అధికారి జాకీర్ హుస్సేన్






## విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టాలి

### ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయుడు

6లో..



## కులవృత్తిపై దాడి చేస్తారా..?

### గౌడ సంఘం అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్..

**పెబ్బేరు జూలై 10 (జనం సాక్షి)**

కులవృత్తిపై దాడి చేస్తారా అని పెబ్బేరు మండలం గౌడ సంఘం అధ్యక్షులు కాటమొని రాజశేఖర్ గౌడ్ ప్రశ్నించారు. బుధవారం మండలంలోని రంగాపురంలో గౌడ కులస్తులకు ఉపాధినిస్తున్న ఈత చెట్లను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా కేసు నమోదు చేయాలని ఎక్సైజ్ అధికారులను డిమాండ్ చేశారు. ధ్వంసం చేసిన ఈత, తాటి చెట్లను స్థానిక ఎక్సైజ్ ఎస్ఐ గోవర్ధన్,తోటి సిబ్బందితో పరిశీలించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన వారిలో కానిస్టేబుల్స్ బీరన్న విష్ణు, చంద్రశేఖర్, షరీఫ్, నాగరాణి, స్థానిక గౌడ సంఘం నాయకులు వెంకటస్వామి గౌడ్, వేణు గౌడ్, రాజు గౌడ్, స్థానికులు హనుమన్న, చిరంజీవి, చంద్రయ్య, చిన్న ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ మత్స్యకార దినోత్సవ వేడుకలు

**మక్తల్ జూలై 10 (జనంసాక్షి)**

మక్తల్ పట్టణంలోని మత్స్యకార పారిశ్రామిక భవనంలో జాతీయ మత్స్యకార దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ముదిరాజ్‌లు హాజరై, కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారుల సంక్షేమం కోసం మరిన్ని మెరుగైన పథకాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నేతలు కావలి శ్రీహరి, డాక్టర్ శ్రీరామ్, చందాపూర్ శేఖర్, తిరుపతి నర్సిములు, వల్లంపల్లి లక్ష్మణ్,కావలి ఆంజనేయులు, కట్టా వెంకటేష్, కర్ని గోపి, మామిళ్ల బుగ్గప్ప, వాకిటి శ్యామ్, లొడ్డ అంజి, వల్లంపల్లి మధు, గురు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## తాత్కాలిక ఉద్యోగులకు భద్రత కల్పించండి

**పెబ్బేరు జూలై 10 (జనం సాక్షి)**

మున్సిపల్ శాఖ పరిధిలో కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగ భద్రత కల్పించాలని బుధవారం పెబ్బేరు తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో నాయబ్ తాసిల్దార్ లక్ష్మీకాంత్ కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి మండ్ల రాజు కార్మికుల ఉద్దేశించి మాట్లాడారు. మున్సిపల్ యూనియన్,సిబ్బంది ఆశా వర్కర్స్ అంగన్వాడి ఈ ధర్నాలో పాల్గొన్నారు. ప్రభుత్వాలు మారుతున్న తమ బతుకులు మారడం లేదని కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. రాజు, బాలయ్య, అయుబ్, రాముడు, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మహిళ చట్టాలపై అవగాహన

**కృష్ణ జూలై 10 (జనం సాక్షి)**

కృష్ణ మండలం కున్సి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, గృహ హింస, షీటీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివాహాలు మరియు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీటీమ్ పోలీసులు బాలరాజు, సమీనా మాట్లాడుతూ... ముఖ్యంగా మహిళలపై చిన్నపిల్లల పై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యుక్తవయసులో ఉన్న తమ పిల్లల దైనందిన కార్యకలాపాలను తల్లిదండ్రులు ఎల్లప్పుడూ గమనిస్తూ ఉండాలని, బాల్య వివాహాలను ప్రోత్సహించరాదని అలాంటివాళ్లను ఎవరైనా ఉంటే షి టీమ్, సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని వాళ్లపై చట్టరీత్యా చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు. విద్యార్థులు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైనా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటి వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. సైబర్ నేరాల బారిన పడకుండా అందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930కి సమాచారం ఇవ్వాలని సూచించారు. నారాయణపేట జిల్లా పరిధిలో మహిళల, విద్యార్థుల రక్షణ మరియు భద్రత కొరకు షీ టీమ్స్ పనిచేస్తున్నాయని ఏలాంటి ఆపద సమయం లోనైనా షీటీమ్ నంబర్ 8712670398 కి పిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. మంచిగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దేందుకునేలా జాగ్రత్తలు పాటించాలని కోరారు. పోలీసు శాఖ తరపునే కాకుండా ఇతర



శాఖల ఆధ్వర్యంలో కూడా ఇకపై నిత్యం ఇలాంటి అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్స్ 1930,108,100,112 లకు ఫోన్ చేసి పోలీసు మరియు ఇతర శాఖల యంత్రాంగం యొక్క సేవలు పొందాలని కోరారు. ప్రతి ఒక్కరూ కూడా మహిళలపై, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిరోధించేందుకు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, షి టీమ్ పోలీసులు బల రాజ్, సమీనా, విద్యార్థులు, పాల్గొన్నారు.

# వెంటనే డీఎస్సీ పరీక్షను వాయిదా వేయాలి

**వెంటనే డీఎస్సీ పరీక్షను వాయిదా వేయాలి**

**బీఎస్పీ అసెంబ్లీ ఇన్చార్జ్ పాలెం వెంకటయ్య**

**మక్తల్ జూలై 10 (జనంసాక్షి)**

ప్రభుత్వం వెంటనే డీఎస్సీని పరీక్షను వాయిదా వేయాలని బీఎస్పీ అసెంబ్లీ ఇన్చార్జ్ పాలెం వెంకటయ్య అన్నారు. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ అసెంబ్లీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటయ్య మాట్లాడుతూ నిరుద్యోగులకు అండగా నిలబడతానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు మాట తప్పుతున్నారు. విద్యార్థులు డీఎస్సీని వాయిదా వేయాలని దీక్ష చేస్తుంటే వారిని జైలుకు పంపు తున్నారు. ఒకపక్క టెట్ పరీక్ష వ్రాసి కనీసం 45 రోజులు కూడా గడవకముందే డిఎస్సి



నిర్వహించడం వల్ల విద్యార్థులకు పెద్ద సమస్యగా మారిందని అన్నారు. రాష్ట్రమంతా విద్యార్థుల డీఎస్సీ వాయిదా వేయాలని నిరసన చేస్తుంటే ముఖ్యమంత్రి అవేమీ పట్టించుకోవడం లేదన్నారు. గత ప్రభుత్వము నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. అదే విధంగా ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అదే తప్పిదం చేస్తుందన్నారు. బహుజన సమాజ్ పార్టీ విద్యార్థులకు అండగా ఉంటూ డీఎస్సీ పరీక్షను వెంటనే వాయిదా వేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఒకవేళ వాయిదా వేయనట్లయితే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రైతులకు ఎంతో భరోసా కల్పిస్తారని ఓట్లేసి గెలిపించిన ఇప్పటివరకు రైతులకు రైతు భరోసా ఇవ్వకపోవడం గమనార్హం. ఇకనైనా వెంటనే రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా ఆర్గనైజేషన్ సెక్రెటరీ బండారి చంద్రశేఖర్, అసెంబ్లీ అధ్యక్షులు గువ్వల తిరుపతి, మండల అధ్యక్షులు పరుశురాం, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను రద్దు చేయాలి

**సిఐటియు నాయకుడు భరత్ కుమార్**

**మాగనూర్(జనం సాక్షి):**

కార్మికులకు హాని చేసే నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేయాలని సిఐటియు సీనియర్ నాయకుడు భారత్ కుమార్ డిమాండ్ చేశారు. కార్మికుల డిమాండ్ డే సందర్భంగా మండల కేంద్రంలో బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తాహసిల్దార్ సతిష్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు భరత్ కుమార్ మాట్లాడుతూ అదేవిధంగా ఆశాలకు నిర్వహించబోయే పరీక్షను వెంటనే రద్దు చేయాలని కనీస వేతనం 26వేల రూపాయలు అమలు చేయాలని,అంగన్వాడీలకు రిటర్మెంట్ బెనిఫిట్ రెండు లక్షల రూపాయలకు పెంచాలని, అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజన కార్మికులు, తదితర స్కీములను రక్షించాలని, వాటికి తగిన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు, కార్మికులను పర్మినెంట్ చేయాలని అన్నారు. కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకార్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సూర్య ప్రకాష్, అంగన్వాడి యూనియన్ మండల నాయకురాలు శివకుమారి, శోభా, నీలమ్మ,




తులసి, జగదీశ్వరి, ప్రసన్న, ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు గౌరమ్మ, శాంతమ్మ, సత్తెమ్మ పారిజాత అనంతమ్మ మధ్యాహ్న భోజన వర్కర్లు లక్ష్మీ దేవమ్మ మైమూదా అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బెల్లయ్య నాయక్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



తెలంగాణ రాష్ట్ర ట్రైకర్ చైర్మెన్ గా బెల్లయ్య నాయక్ బుధవారం హైదరబాద్ సంక్షేమ భవనంలో ప్రమాణ స్వీకారం చేసి పదవి భాద్యతలు స్వీకరించారు . ఈ సందర్భంగా సామాజిక ఉద్యమనేత , ట్రైకర్ చైర్మన్ బెల్లయ్యనాయక్ ను మాలమహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్, రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జాతీయ ప్రదానకార్యదర్శి భైరి రమేష్, జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్, రాష్ట్ర కో- ఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి, మెదక్ జిల్లా అధ్యక్షులు కల్లూరి సంజీవ, అద్దంకి యువసేన గార ఉపేందర్ తదితరులు శాలువాతో సన్మానించి పూల బొకే అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు . భవిష్యత్తులో బెల్లయ్య నాయక్ ఇలాంటి అనేక పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు . ఉద్యమకారుడైన బెల్లయ్య నాయక్ ను ప్రభుత్వం గుర్తించి తెలంగాణ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ గా నియమించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు .

# షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

**మక్తల్ జూలై 10 (జనంసాక్షి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఏకకాల రుణమాఫీ పథకంలో ఎలాంటి షరతులు విధించకుండా రెండు లక్షల లోపు రుణమాఫీని చెయ్యాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు యాదగిరి డిమాండ్ చేశారు. బుధవారం అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం(ఎఐపికెయస్) మక్తల్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షులు ఆనందు అధ్యక్షత వహించగా అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు యాదగిరి, జిల్లా అధ్యక్షులు భగవంతు, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రెడ్డిలు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి



హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ, రైతుబంధు, వరి పంటకు బోనస్ గా 500 రూపాయలు, పంటల బీమా తదితరాలను అమలు చేయాలని కోరారు. జూలై 22 నుండి 29 తేదీ వరకు రైతాంగ సమస్యల మీద ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో రైతుసంఘ కమిటీలు వెయ్యాలని కోరారు. రైతు రుణమాఫీ ఏ షరతులు లేకుండా మాఫీ చేయాలి. రైతుభరోసా ఎన్ని ఎకరాలు ఉన్నా పది ఎకరాల వరకు ఇవ్వాలని అన్నారు. ఉదాహరణకు ఇరవై ఎకరాలు ఉన్న రైతుకు కూడా 10 ఎకరాల వరకు వేయాలి. కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలి. రైతులకు అన్ని రకాల వడ్లకు 500 బోనాస్ ఇవ్వాలి. రేషన్ కార్డులు విడుదల చేయాలి. రైతులకు సబ్సిడీ కింద యంత్రాలు ఇవ్వాలి ఎరువులు ఉచితంగా ఇవ్వాలి. ధరణి సమస్యలు భూ సమస్యలు పెండింగ్ ఉండకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆనంద్, కార్యదర్శి పంచదేవ్ పాడు రాజు, పంచదేవ్ పాడ్ ఆంజనేయులు, వెంకట్రెడ్డి, లక్ష్మన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలి




**ఎం. బాల నరసింహ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు**

**నాగర్ కర్నూల్ టౌన్, జూలై 10(జనంసాక్షి):**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లక్ష్మణాచారి భవన్‌లో సిపిఐ జిల్లా సమితి సమావేశం జరిగింది, జిల్లా సమితి సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎం. బాల నరసింహ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మహిళలకు సబ్సిడీ ద్వారా ఉచితంగా సిలిండర్ పంపిణీ చేయాలని, నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, విద్యార్థులకు కేజీ టు పీజీ నిర్బంధ ఉచిత విద్య అమలు చేయాలని, కామన్ విద్యా విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తొందరగా అమలు చేయాలని అన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలి, నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్‌లో కట్టించాలి, మహిళలకు 2 వేలు అకౌంట్ లో జమ చేయాలని అన్నారు. ఆసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పగడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సమితి సభ్యులు శంకర్ గౌడ్ , రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనందు జి , కే. కేశవులు గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఈ నరసింహ , ఈర్ల చంద్రమౌళి, పెబ్బేటి విజయుడు, జిల్లా సమితి సభ్యులు, తుమ్మల శివుడు, పి. కృష్ణ జి, మారేడు శివ శంకర్, లక్ష్మీపతి, కుతుబుద్దీన్, వి.రవీందర్, ఎండి ఖాజ, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు కే వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# వ్యాయామ వృత్తికి వన్నె తెచ్చిన ఉపకులపతి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

వ్యాయామ విద్య వృత్తికే వన్నె తెచ్చారని వ్యాయామ దర్శకులు పాలమూరు ఉపకులపతిని కొనియాడారు. ఈ నెల 5 నుంచి ఎనిమిది వరకు జపాన్‌లోని టోక్యోలో అంతర్జాతీయ కాంగ్రెస్ సెమినార్‌లో పాల్గొన్నారు. ఆరోగ్యం, వ్యాయామ విద్య, నృత్యం మరియు ఆటల గురించి చర్చించారు. ఈ సందర్భంగా పాలమూరు ఉపకులపతి లక్ష్మీకాంత్ రాథోడ్ క్రీడాకారుల ఆరోగ్యం మరియు ఫుట్బాల్ ఆట గురించి ప్రసంగించారు. క్రీడల వలన ఆరోగ్యం పెంపొంది దించబడుతుందని, ఆరోగ్యంతోనే ఏ రంగములోనైన రాణించగలుగుతారన్నారు. అనంతరం పాలమూరు యూనివర్సిటీకి రావడంతో ఆయన రెసిడెన్సీలో శాలువతో ఘనంగా సన్మానించారు. పాలమూరు యూనివర్సిటీలో ఆయన చేసిన అభివృద్ధి పనులను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ ఇంచార్జ్ రిజిస్ట్రార్ డి. మధుసూదన్ రెడ్డి, యూనివర్సిటీ పీడీ శ్రీనివాసులు, వ్యాయామ దర్శకులు కతలప్ప ,వెంకటేష్ ,అజయ్ ప్రసాద్, టప్ప శ్రీనివాసులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనకై పోరాటం చేద్దాం

**మత్స్య సహకార సంఘం రాష్ట్ర నాయకులు చందివెంకటస్వామి**

**బిజినపల్లి జూలై 10 (జనం సాక్షి)**

మత్స్యకారుల హక్కుల సాధనకై ప్రతి ఒక్కరం పోరాటం చేద్దామని మత్స్య సహకార సంఘం రాష్ట్ర నాయకులు వెంకట్ స్వామి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో గల మత్స్య సహకార సంఘ భవనంలో జాతీయ మత్స్యకార దినోత్సవాన్ని మండలమత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలు. ప్రభుత్వం పంపిణీ చేసే ఉచిత చేప పిల్లల అలసత్వంపై రాబోయే



రోజులలో నిర్వహించబోయే కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది అన్నారు. ఈ సమావేశంలో మండలం మత్స్యకార సంఘ అధ్యక్షులు తుమ్మల ఆలోజి , మత్స్య సహకార సంఘం మండల ప్రధాన కార్యదర్శి మస్కూరి బంగారయ్య, చొప్పరి బాలస్వామి, మిద్దె యాదయ్య, శ్రీకాంత్, యువజన సంఘం నాయకులు కం పిల్ల కేశవులు జాజాల ఆంజనేయులు . నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# డయాలసిస్ మిషన్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**గద్వాల నడిగడ్డ, జులై 10 (జనం సాక్షి)**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి బుధవారము డయాలసిస్ సెంటర్‌లో నూతనంగా రెండు డయాలసిస్ మిషన్లను గద్వాల ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ మురళీ, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, వేణు గోపాల్, జమ్మిచేడు సతీష్, రైజ్వాన్, రామయ్య, సాయి శ్యామ్ రెడ్డి, కురుమన్న, గోవిందు, ధర్మానాయుడు, గంట రమేష్ ,పుట్ట విజయ్, నల్లారెడ్డి, విరేష్, దేవన్న, మన్యం, రామాంజనేయులు, మొయినుద్దీన్, ఎంకే ప్రవీణ్, దౌలన్న నాయకులు కార్యకర్తలు, హాస్పిటల్ సూపరిండెంట్ నవీన్ క్రాంతి, డాక్టర్లు, డయాలసిస్ సూపర్వైజర్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్అండ్‌బి డిప్యూటీ డీఈ దానయ్య మరణం బాధాకరం

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

వనపర్తి ఆర్‌బీ డిప్యూటీ డీఈ దానయ్య అకాల మరణం బాధాకరమని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా కడ్తాలలో ఆయన భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంచి అధికారిని కోల్పోవడం ఎంతో బాధగా ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే తో పాటు మాజీ జడ్పిటిసి రాజశేఖర్ రెడ్డిలు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ఓదార్చారు.



# వ్యవసాయక్షేత్రాన్ని సందర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి, జూలై 10 (జనంసాక్షి):**

నారాయణ్ పేట మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి రాయచూర్ లో ఉన్న వ్యయసాయ క్షేత్రాన్ని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి తన వ్యవసాయ క్షేత్రంలో పండ్ల తోటలు, తాను వ్యవసాయంలో అనుసరిస్తున్న పద్ధతులు సాదు తున్న గొఱ్ఱె పోటెల్ల గూర్చి వివరించారు. సౌత్ ఆఫ్రికా నుండి తెచ్చిన గొఱ్ఱె పోటేలు ఒక్కొక్కటి70కిలోలు ఉండడాన్ని చూసిన నిరంజన్ రెడ్డి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇక్కడి వాతావరణ పరిస్థితులకు వాటిని ఎలా సాధుతున్నారన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. నిరంజన్ రెడ్డి గారు తన వ్యవసాయ క్షేత్రంలో పండిస్తున్న పంటల సాగు గూర్చి వివరించి మాజీ ఎమ్మెల్యే వ్యవసాయంలో అనుసరించాలసిన మెలుకువలు గూర్చి వివరించారు. అనంతరం వారిద్దరు వ్యవసాయంతో పాటు నేడు రాష్ట్రంలో ఉన్న రాజకీయ పరిస్థితుల గూర్చి చర్చించారు. ఈ సందర్భంగా వ్యవసాయ క్షేత్రంలో నిర్వాహకులు రాజేందర్ రెడ్డి నిరంజన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.



# ఘనంగా జాతీయ మత్స్యకార దినోత్సవం

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

జిల్లా కేంద్రంలోని మత్స సహకార కేంద్రంలో బుదవారం ఘనంగా జాతీయ మత్సకార దినోత్సవం పురస్కరించుకొని, జిల్లా మత్సశాఖ అధ్యక్షులు కాంత్ కుమార్ ముదిరాజ్ మరియు జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు సరఫ్ నాగరాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తొలకరిలో చేప పిల్లల పంపిణీలో ఎలాంటి అవినీతి జరగకుండా చూడాలని, అలాగే రైతు బీమా మాదిరిగా మత్స్య కార్మిక భీమా ఉండాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం జిల్లా మాత్స్య శాఖ ఉపాధ్యక్షులు నీరటి నర్సింహులు నాయుడు ,డైరెక్టర్స్ రామకృష్ణ ,ఆనంద్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రిషికుమార్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొనంగేరి హన్మంతు, పెరపాళ్ళ మాజీ సర్పంచ్ శంకర్ ,ఏలిగండ్ల వెంకటేష్ ,గుడిసె వెంకటప్ప ,నర్సిములు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి రావుల ఆర్థిక సహాయం

**వనపర్తి, జూలై 10(జనంసాక్షి ):**
వనపర్తి పట్టణంలోని 33వ వార్డుకు చెందిన దండు మోహన్ మంగళవారం రాత్రి గుండె పోటుతో చనిపోయిన విషయాన్ని తెలుసుకున్న మాజీ రాజ్య సభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. రూ.5 వేలను మాజీ కౌన్సిలర్ తిరుమల్ ద్వారా పంపించి తన తరఫున మృతుని కుటుంబ సభ్యులకు తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. నొప్పితో దండు మోహన్ కుటుంబం పేదవారని వారికి ఆర్థిక సహాయం చేయాలని ఆటో యూనియన్ నాయకులు రావుల చంద్రశేఖరరెడ్డి దృష్టికి తీసుకు రావడంతో స్పందించిన రావుల 5000రూపాయలు మాజీ కౌన్సిలర్ ఉంగ్లమ్ తిరుమల్ ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు యాదయ్య, గుఱ్ఱం శ్రీను, వలిభాయ్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## ఫార్మా కంపని ఎత్తేయాలని రైతుల రాస్తారోకో

**మహమ్మదాబాద్ ,జులై 10,(జనంసాక్షి) :**
మహబుబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం దేశాయిపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో ఏర్పాటు చేసిన కెమికల్ ఫ్యాక్టరీని వెంటనే ఎత్తివేయాలని వివిధ గ్రామాలకు చెందిన నిర్వాసితులు పెద్ద ఎత్తున దేశాయిపల్లి క్రాస్ రొడ్డులో దర్నా నిర్వహించారు. ఫ్యాక్టరీని ఏర్పాటు చేసినప్పటినుంచి అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని గత రెండు, మూడు నెలల నుంచి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తున్న ఎవరు పట్టించుకోవటం లేదని రైతులు వాపోయారు. మూడు పంటలు పండే భూములలో ఈ కంపెనీ ఏర్పాటు చేయడం వల్ల పంటపొలాలకు కెమికల్ ప్రభావంతో భూసారం తగ్గి పంటలు మాడిపోతున్నాయని చుట్టుపక్కల గ్రామస్తులు వ్యతిరేకిస్తున్నారు. ఈ కంపెనీ ఏర్పాటు వల్ల చుట్టుపక్కల గ్రామాల్లో గాలి, భూగర్భజలాలు కలుషితమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.



## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

**కోహెడ జూలై 10 (జనం సాక్షి):**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి ఇటీవల జరిగిన బదిలీలలో పాఠశాల నుండి బదిలీ అయిన ఉపాధ్యాయులు కొండూరి రామకృష్ణ, బొద్దుల శ్రీ రాములు, బైరి మనోహర్, పుల్లూరి విజయలక్ష్మి లను పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘణంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ మహమూద్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో ఉపాధ్యాయులు అంకితం భావంతో పాఠశాలలో విద్యార్థులకు విద్య అందించారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ముంజ మంజుల మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ మార్గదర్శకులు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి.నగేష్, కె.ఓదెలు, సంపత్, సద్గుణాచారి, రమేష్, అబ్దుల్ హమీద్, రవీందర్, దేవేందర్, రాజమౌళి, రమణ, గీత, సురేష్ కుమార్, పుష్పలత ,ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# జూలై 15న పెన్షనర్ల జేఏసి కలెక్టరేట్ల ముట్టడి

**గద్వాల నడిగడ్డ, జూలై 10 (జనం సాక్షి)**
పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంనకు వ్యతిరేకంగా ఈనెల 15న కలెక్టరేట్ ముట్టడిస్తామని పెన్షనర్ల సంఘం నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణా రాష్ట్ర పెన్షనర్ల జేఏసీ దశలవారీ ఆందోళనా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని ,దీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న నాలుగు విడతల డి.ఏ తో పాటు నూతన పీ.ఆర్సీ ఐర్ పెంపు, స్పెషల్ టీచర్ కాలానికి ఇంక్రిమెంటు, క్యాష్ లెస్ వైద్య చికిత్స, తదితర ప్రధాన డిమాండ్లు సాధించుకోవడానికి ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తూ మొదటి విడత ఆందోళనా కార్యక్రమంలో భాగంగా జులై 15న జిల్లా కలెక్టర్ల ద్వారా మెమోరాండం సమర్పించడానికి అత్యధిక సంఖ్యలో పెన్షనర్లందరూ కదలిరావాలని గద్వాల జిల్లా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం నాయకులు జిల్లా అధ్యక్షులు యం.డి.అబ్దుల్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర ప్రభాకర్, రాష్ట్ర పెన్షనర్ల సంఘం ఉపాధ్యక్షుడు యం.డి.ఇక్బాల్ పాషా ఒక



ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# బాధ్యులపై విచారణ జరిపిన ఎక్సైజ్ ఎస్ఐ గోవర్ధన్

**పెబ్బేరు జూలై10 (జనం సాక్షి)**
పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో తాటి ఈత చెట్లు నరికించిన యాదవ కులస్తులు పెండెం బాలయ్య ,పెండెం రాజు, పెండెం వెంకటయ్య కుటుంబ సభ్యులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని పెబ్బేరు మండల గౌడ సంఘం అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ డిమాండ్ చేశారు. పెబ్బేరు మండలం రంగాపురం గ్రామం లో జాలు కాలువ ఒడ్డున ఉన్న తాటి ఈత చెట్లను నరికి వేసిన సంఘటన మంగళవారం ఎక్సైజ్ ఎస్సై గోవర్ధన్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు తీసుకున్న అధికారులు బుధవారం రోజున రంగాపురం గ్రామంలో ఎక్సైజ్ ఎస్సై గోవర్ధన్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు.అనంతరం మండల గౌడ సంఘం అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ.తమ గౌడ సంఘం వృత్తికి దెబ్బ తీసే



విధంగా దాదాపు 300 ల తాటి, ఈత చెట్లను నరికించిన యాదవ కులానికి చెందిన పెండెం బాలయ్య,పెండెం రాజు, పెండెం వెంకటయ్య, పెండెం సత్యన్న మరియు వారి కుటుంబ సభ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎవరు ఏమి చేయరనే అహంకారంతో చెట్లను నరికించాడు అని అన్నారు. ప్రభుత్వం ఒకవైపు హరితహారం లో భాగంగా కోట్లాది రూపాయలు వెచ్చించి గౌడుల అభివృద్ధి.పర్యావరణ రక్షణ కోసం కోసం తాటి ఈత చెట్లను నాటుతుంటే గ్రామాల్లో పెత్తందారులు చెట్లను నరికి వేస్తూ గీత కార్మికుల ఉపాధిని దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని వెంటనే అరెస్టు చేసి ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం ఎక్సైజ్, పోలీస్, అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని మండల గౌడ సంఘం తరపున డిమాండ్ చేశారు. వారిని అరెస్ట్ చేయని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంగాపురం గ్రామస్తులు మరియు గౌడ కుల సంఘం నాయకులు రాజు గౌడ్,వేణు గౌడ్,వెంకట స్వామి గౌడ్, సింగల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, మరియు గ్రామ రైతులు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు

# కనీస వేతనాలు అమలు చేయాలి




**సిఐటియు జిల్లా నాయకులు రమేష్ బుచ్చన్న**

**ఆత్మకూరు జూలై 10 (జనం సాక్షి)**
ఆత్మకూరు మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు కేంద్ర కమిటీ పిలుపు మేరకు కోరికల దినం సందర్భంగా ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా చేసి తహసీల్దార్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, బుచ్చన్న, మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత సంస్కరణలు, ప్రైవేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేసేందుకు ముందుకు పోతుందని అన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. బొగ్గు బ్లాకుల వేలానికి పూనుకున్నది. ఈపీఎఫ్ సకాలంలో చెల్లించని యాజమాన్యాలకు విధించే జరినామాను భారీగా తగ్గించింది. కార్పొరేట్ మతోన్మాదులను ప్రసన్నం చేసుకుని వారికి లాభాలు కట్టబెట్టేందుకు నిశ్చయంగా ఉన్నది. కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించే ందుకు కార్మిక వర్గ పోరాటాలు ఉధృతం చేయడానికి జులై 10న దేశవ్యాప్తంగా కోరికల దినం పాటించ ండం జరుగుతుందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంధ్య, విజయమ్మ, రాణి, సత్యమ్మ, నవనీత, వెంకటేష్, మండల పరిధిలోని ఆశా కార్యకర్తలు. అంగన్వాడి, మున్సిపల్, గ్రామపంచాయతీ, హమాలీ, మున్సిపల్, తదితరులు కార్మికులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

**కృష్ణ జులై 10 (జనం సాక్షి)**
ముడుమాల్ జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాల నుండి బుధవారం బదిలీపై వెళ్ళిన మరియు ప్రమోషన్ పై వచ్చిన ఉపాధ్యాయులకు జిల్లా పరిషత్ హై స్కూల్ ముడుమాల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ.నిజాముద్దీన్ ఆధ్వర్యంలో సన్మానం కార్యక్రమం నిర్వహించారు. హాజరైన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ పి.నింగమ్మ, ఎంపీపీఎస్ ముడుమాల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ ఢీ శేఖర్, బిటిఎం ఫౌండేషన్ అధినేత శ్రీ బి.తిమ్మయ్య, సభ్యులు సోఫీ, రవికుమార్, వెంకటేష్, ఓలిగె వెంకటేష్, ఎండిఎం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్ళిన ప్రమోషన్‌పై వచ్చిన ఉపాధ్యాయులు శ్రీ సంతోష్, శ్రీమతి ఆనంద, శ్రీమతి రేణుక, శ్రీమతి కవిత, శ్రీ కుర్మన్న, శ్రీనివాస్, శ్రీమతి మీనా కుమారి, యం శ్రీనివాస్ రావు తదితరులను జిల్లా పరిషత్ హై స్కూల్ ముడుమాల్ పాఠశాల తరపున, పి.ఆర్.టి.యు టి.ఎస్ కృష్ణ మండల శాఖ పక్షాన, బిటియం ఫౌండేషన్ తరఫున వాళ్లకు ఘనంగా సన్మానం సత్కరించారు.

# ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడుకోలు కార్యక్రమం

**కల్వకుర్తి జులై 10(జనంసాక్షి)**
కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామంలో బదిలీపై వెళుతున్న ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణయ్య, పాండయ్య, తిరుపతమ్మ ఉపాధ్యాయులకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు,గ్రామ పెద్దలు కలిసి ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు ఉపాధ్యాయ వృత్తిరీత్యా గత కొద్ది సంవత్సరాలుగా పంజుగుల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి గ్రామంలో విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించిన సందర్భంగా బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు విద్యార్థులు అందరూ సన్మానాలు చేసి మంచి ఉపాధ్యాయులను కోల్పోతున్నామని బాధపడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య గౌడ్, కల్వకుర్తి




బిఆర్ఎస్వి అధ్యక్షులు దారమోని గణేష్, ఉపాధ్యాయులు పుష్పలత, ఉమాదేవి ,రామేశ్వరయ్య, ఆంజనేయులు, శివ కుమార్, వైడూర్య, భాగ్యమ్మ,కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటయ్య, విజయ భాస్కర్, గ్రామ కార్యదర్శి కృష్ణ, జంగయ్య, గ్రామ ప్రజలు షబ్బీర్ ,ఖాజా ,బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వృత్తిపరంగా బదిలీలు సహజమే..!

**శివ్వంపేట జూలై 10 (జనంసాక్షి):**
తాము ఎంచుకున్నా వృత్తిపరంగా, ఉద్యోగరీత్యా ఉద్యోగులకు బదిలీలు సహజమేనని ప్రముఖ వైద్యుడు, దొంతి గ్రామ నివాసి, లయన్స్ క్లబ్ ఆఫ్ బాలనగర్ ఎలైట్ జోన్ చైర్ పర్సన్ వి. సుబ్రహ్మణ్యం అన్నారు. మండల పరిధిలోని దొంతి గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌ను ఏర్పాటు చేసి బుధవారంతో 44 సంవత్సరాలు పూర్తి అయింది. అదేవిధంగా ఇదే బ్యాంకులో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ, ఖాతాదారులకు సుపరిచితులుగా మారి అనేక సందర్భాలలో వారి యొక్క ప్రశంసలు అందుకున్న బ్యాంకు మేనేజర్ శిరీష బదిలీ అయిన సందర్భంగా జరిగిన సమావేశానికి ప్రముఖ వైద్యులు డాక్టర్ సుబ్రహ్మణ్యం



ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. శిరీష మారుమూల ప్రాంతంలో బ్యాంకు మేనేజర్‌గా వృత్తిరీత్యా బాధ్యతలు నిర్వహిస్తూ, దొంతి గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ఖాతాదారులతో ఆయా గ్రామాల ప్రజల అభిమానాన్ని చేరుకొని సంవత్సరాలుగా ఎటువంటి మచ్చ లేకుండా ఖాతాదారులకు సేవలు అందించడం ఎంతో అభినందనీయమన్నారు. అలాగే ఈరోజు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియన్ దొంతి బ్రాంచ్ కు నూతన మేనేజర్‌గా నియమితులై బాధ్యతలు స్వీకరించిన అమృత కూడా శిరీష మాదిరిగానే ప్రజలతో ఖాతాదారులతో మమేకమై ఖాతాదారులకు మరిన్ని సేవలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మనం ఎక్కడ పనిచేసిన, ఎన్ని రోజులు పని చేసిన, చివరికి గుర్తుండేది మనం చేసిన సేవలేనని డాక్టర్ సుబ్రహ్మణ్యం అభిప్రాయపడ్డారు. ఆ తర్వాత దొంతి గ్రామస్తులు వంజరి రాహుల్ తో కలిసి డాక్టర్ సుబ్రహ్మణ్యం బదిలీపై వెళు_న్న శిరీషకు బ్యాంకు మేనేజర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అమృతలకు షీల్డ్‌లు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖాతాదారులు, గ్రామస్తులు, బ్యాంక్ సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# త్రిబుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థినికి సన్మానం

**కొండపాక, జూలై,10(జనం సాక్షి):**
పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బాసర త్రిబుల్ ఐటీకి ఎంపికైన మండలంలోని కోనాయిపల్లి గ్రామానికి చెందిన ముష్ణం దీప్తినీ బుధవారం మాజీ సర్పంచ్ మిట్టపల్లి ఋషి శాలువతో సన్మానించి,



మెమొంటో, రూ.4వేలు నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీప్తి చదువులలో ప్రతిభ కనబరిచి త్రిబుల్ ఐటీ లో సీటు సంపాదించిందని భవిష్యత్తులో ఉన్నత చదువులు కూడా దీప్తి మరింత మెరుగ్గా రానించి పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన కోరారు.అనంతరం విద్యార్థులు త్రిబుల్ ఐటీలో అర్హత సాధించడానికి కృషిచేసిన ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, జడ్.పి.హెచ్.ఎస్ కుకునూరు పల్లి ప్రధానోపాధ్యాయుడు బచ్చలి సత్తయ్య లను శాలువాలతో సత్కరించి మేముంటో లను అందజేశారు.తదనంతరం కుకునూరుపల్లి ప్రభుత్వ పాఠశాలను నిరంతరం పర్యవేక్షిస్తూ తన సొంత డబ్బులతో పాఠశాలను ఒక మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దిన పిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ పోల్కంపల్లి నరేందర్ ను శాలువా తో సత్కరించారు.కార్యక్రమంలో ఏవో ప్రియదర్శిని, సెక్రటరీ కృష్ణ,పిట్ల రమేష్ ,ఉపేందర్ గౌడ్, నరేష్ గౌడ్, నరేష్ యాదవ్,సాయి రెడ్డి, స్వామి,రామస్వామి, మిట్టపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతుపై అక్రమ మట్టి రవాణా దారుల దాడి



**తూప్రాన్ జులై 10(జనం సాక్షి):**
తనం పొలం పక్కనుండి అక్రమ మట్టిని తీయవద్దని అన్నందుకు మట్టి రవాణా దారులు దాడి చేసిన సంఘటన తూప్రాన్ మండలం బ్రాహ్మణపల్లి శివారులో చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన ప్రకారం వివరాలు ఎలా ఉన్నాయి తన పొలం పక్కనుండి అక్రమ మట్టి వ్యాపారులు రాత్రి వేళల్లో జెసిబి హిటాచీలతో మట్టిని రవాణా చేస్తూ పెద్ద గుంతలు చేశారని మట్టిని తీయవద్దని గతంలో తాను వారికి తెలిపానని చెప్పారు. మట్టి తీయవదని తనకు తాను అధికారులకు ఫిర్యాదు చేసిన ఎవరూ పట్టించుకోకపోవడం లేదన్నారు. ఈ విషయం తెలుసుకున్న వారు తనపై గత వారం రోజుల నుండి బెదిరింపులు గురి చేస్తున్నారని బాధితుడు శివ రమేష్ తెలిపారు. మట్టిని తీయవద్దని అన్నందుకు కు మంగళవారం రోజు తనపై దాడి చేశారని బాధితుడు శివ రమేష్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బ్రాహ్మణపల్లికి చెందిన శివ రమేష్ 38 వృత్తి వ్యవసాయం తన వ్యవసాయ పొలం కింది సీలింగ్ భూమిలో అక్రమంగా మట్టిని తవ్వుతుండగా పలుమార్లు మీరు మట్టిని ఎందుకు తీస్తున్నారని తీయవదని చెప్పానని చెప్పారు. ఈ అక్రమట్టి వ్యాపార వెనుక ఒక రాజకీయ నాయకుడు ఉన్నాడని ఫిర్యాదుధరుని తల్లి విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పింది. మరోమారు అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనదారులను ఫిర్యాదు దారుడు అడగడంతో బ్రాహ్మణపల్లి పరిధి ప్రజా ప్రతినిధి ప్రోద్బలంతో మట్టి తవ్వుతున్న నెల్లూరు మరికొందరు అతని అనుచరులు రాళ్లతో దాడి చేయగా చేతులకు తలకు గాయాలైనయని బాధితుడు రమేష్ తెలిపారు తనపై దాడి చేసిన వ్యక్తులతో పాటు మట్టి రవాణా నాయకునిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్సై శివానందం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు సంఘటన పై పూర్తిస్థాయి విచారణ చేసి చర్యలు తీసుకుంటానని తెలిపారు.

# ఆశా, మధ్యాహ్న బోజన కార్మికులు ధర్నా

**చిన్నశంకరంపేట జులై 10 (జనం సాక్షి)**
రాష్ట్ర వ్యాప్తంగా పిలుపుమేరకు ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు ఎంఆర్ఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటి కరణ ఆపాలని, అనంతరం మండల అధ్యక్షురాలు దేవమ్మ మాట్లాడుతూ గ్రామాలలో



స్వచ్ఛందంగా సేవ చేస్తున్నామని అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని వారు ఆరోపించారు. రేవంత్ రెడ్డి తమ దీక్షకు తమ ధర్నా మద్దతునిచ్చి తన ప్రభుత్వం రాగానే తమను పట్టించుకోవడం లేదన్నారు , ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలల అయినప్పటికీ ఆశా వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల మండల అధ్యక్షురాలు దేవమ్మ, ఊర్మిల, మీనా, బాలమణి, సిద్ధమ్మ, రాజమణి అనిత తదితరులు పాల్గొన్నారు

# 11వ వార్డులో సొంత డబ్బులతో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు



## మాజీ వార్డు మెంబర్‌ని అభినందించిన వార్డు ప్రజలు

**జోగిపేట, జులై10( జనం సాక్షి):**
జోగిపేట మున్సిపల్ పట్టణంలోని బెల్లం గౌని కాలనీలో మున్సిపల్ చైర్మన్ ప్రాతినిథ్యం వహిస్తున్న 11వ వార్డులో సొంత డబ్బులను వేచించి మాజీ వార్డు మెంబర్ చింతకుంట శివకుమార్ బుధవారం కాలనీలో స్పీడ్ బ్రేకర్స్ ను ఏర్పాటు చేయించారు. సుమారు రూ.12 వేలు సొంత డబ్బులతో మూడు చోట్ల ఈ స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ వార్డు మెంబర్ చింతకుంట శివకుమార్ మాట్లాడుతూ చిన్నపిల్లలు సైకిళ్ళతో నిత్యం కాలనీలో తిరుగుతుంటారని, వారికి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేశామని, దీంతో సమర్థవంతమైన వేగ నియంత్రణను చేస్తూ కాలనీలోకి వచ్చే వాహనాల వేగాన్ని తగ్గించేందుకు ఇవి ఉపయోగపడతాయన్నారు. కాలనీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయడంతో కాలనీ ప్రజలు మాజీ వార్డు సభ్యుని అభినందించారు. నాణ్యమైన ప్లాస్టిక్ మెటీరియల్ తో తయారు చేసిన 45 స్పీడ్ బ్రేకర్స్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ యువ నాయకులు నాయికోటి అశోక్, ఊస నాగరాజు, మహేష్ యాదవ్, బిర్ల శంకర్, గొర్లకాడి వెంకటేశం, కడాల ప్రభు, ఎర్రగొల్ల నరేష్, వి.శివశంకర్, ఎం.నాగరాజు, సాయి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మంత్రి చొరవతో ట్రాన్స్ఫార్మర్స్ బిగింపు
- కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు తలారి అంజయ్య

**పుల్కల్ జూలై 10 (జనం సాక్షి)**
రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు తలారి అంజయ్య పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని పెద్ద రెడ్డి పేట గ్రామ శివారులో సబ్ స్టేషన్ ద్వారా పెద్ద రెడ్డి పేట, సింగూర్, మంతూర్, రైపాడ్, తదితర గ్రామాలలో ఉన్న విద్యుత్ ఎలాంటి అంతరాయం కలగకుండా అనునిత్యం ప్రతి గ్రామానికి 24 గంటల పాటు నిరంతరం విద్యుత్ అందిస్తున్న పార్టీ కాంగ్రెస్‌కే దక్కిందన్నారు. పది సంవత్సరాలు పాలించిన బి ఆర్ ఎస్ పాలకులు రైతులకు మారుమూల గ్రామీనా ప్రజలకు నిరంతరాయంగా 24 గంటల విద్యుత్ అందిస్తూ ఉచిత కరెంటు అందిస్తున్నామన్నారు. కానీ ఎక్కడ కూడా నిరంతరం విద్యుత్



అందించిన దాఖలాలు కనిపించడం లేదన్నారు. పెద్దారెడ్డిపేట్ గ్రామ శివారులో గలా విద్యుత్ ఉప కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న 5 ఎమ్‌విఏ ట్రాన్స్ఫార్మర్స్ వలన మండలంలోని నాలుగు గ్రామల ప్రజాలు ఇబ్బందులు కలగకుండా ఉండాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో పుల్కల్ మండల వ్యాప్తంగా విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరం అందిస్తున్నారన్నారు.

# కార్మిక వ్యతిరేకంగా విధానాలను విరమించుకోవాలి

**ఝరాసంగం,జులై 10(జనం సాక్షి):**
కేంద్ర ప్రభుత్వం ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే విరమించుకోవాలని మండల సిఐటియు ప్రధాన కార్యదర్శి చంద్రన్న డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన ఝరాసంగం తాసిల్దార్ కార్యాలయం



ముందు అంగన్వాడి,పంచాయతీ పారిశుద్ధ కార్మికులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు నెలకు కనీసం రూ 26 వేల వేతనంతో పాటు కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నాగమణి, చంద్రకళ, పంచాయతీ పారిశుద్ధ కార్మికులు సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# రియల్ బ్రోకర్లపై కొరడా..!

ఇదే క్రమంలో నారాయణఖేడ్ ప్రాంతంలోని ముకుంద నాయక తాండకు చెందిన రవీందర్ సెల్ ఫోన్‌కు డాక్యుమెంట్లు వెళ్లగా ఈ విషయాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారైన ర్యాకల్ గ్రామానికి చెందిన సంజీవరెడ్డి, మరో స్నేహితుడు దేగుల్ వాడి తండాకు చెందిన సుధాకర్‌తో చర్చించారు. సంజీవరెడ్డి ఫేక్ డాక్యుమెంట్ను తయారు చేశారు. పైన తెలిపిన భూ యజమానుల వద్ద 57.22 ఎకరాల భూమిని, రూ.22.కోట్ల 30 లక్షలకు తాను కొనుగోలు చేసుకుంటున్నట్లు ఫేక్ అగ్రిమెంట్ తయారు చేశాడు. ఎకరాకు రూ.39 లక్షలకు కొనుగోలు చేసినట్లు నకిలీ డాక్యుమెంట్లో పేర్కొన్నారు. ఎలాగైనా ఈ భూమిని అమ్మేందుకు హైదరాబాద్‌కు చెందిన బిల్డర్ యాదగిరి రెడ్డికి డాక్యుమెంట్ చూపించి, భూమి అమ్మకానికి ఉందని ఆయనను నమ్మించారు. డాక్యుమెంట్లు చూసిన ఆయన భూమిని కొనుక్కునేందుకు ముందుకు వచ్చారు. ఎకరా 39 లక్షలకు తాము అగ్రిమెంట్ చేసుకున్నామని, ఒక లక్ష ఎక్కువతో తమకు చెల్లించాలని బిల్డర్ తో ఒప్పందం చేసుకున్నారు. ఇందులో భాగంగా సంజీవరెడ్డికి మే 3వ తేదీన టోకెన్ అమౌంట్ కింద రూ.11 లక్షలను బిల్డర్ యాదగిరి రెడ్డి చెల్లించి, అమౌంట్ రిసిప్ట్ తీసుకున్నాడు. డబ్బులు తీసుకొని మూడు నెలలు గడిచిన భూమి రిజిస్ట్రేషన్ విషయం కాలయాపన చేస్తుండడంతో యాదగిరి రెడ్డి భూమిని పరిశీలించేందుకు అందోల్ కు వెళ్లగా అక్కడే ఉన్న భూ యజమాని నరసింహారెడ్డితో మాట్లాడడంతో తాము ఎవరికి భూమిని అమ్మలేదని చెప్పడంతో మోసపోయానని గ్రహించాడు. ఫేక్ డాక్యుమెంట్లు తయారు చేసిన విషయం బయటపడడంతో రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రెడ్డి జిల్లా ఎస్పీకి సమాచారం అందించారు. ఎస్పీ రూపేష్ విచారణ చేపట్టాలని జోగిపేట పోలీసులకు ఆదేశించారు. దీంతో పోలీసులు ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి భూమి యజమాలను మోసం చేసేందుకు ప్రయత్నించిన రియల్ ఎస్టేట్ బ్రోకర్ నిందితులను పక్క సమాచారంతో అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు. నిందితుల నుంచి ఫేక్ డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకొని, ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపుతున్నామని సీఐ అనిల్ కుమార్ తెలిపారు. ముగ్గురు రియల్ ఎస్టేట్ బ్రోకర్ నిందితులను పట్టుకునేందుకు గట్టి పట్టు సాధించిన పోలీస్ కానిస్టేబుల్ శివకుమార్, సురేష్‌లను సిఐ అనిల్ కుమార్ అభినందించారు. వారికి రివార్డ్స్ అందిస్తామన్నారు.

## మాదక ద్రవ్యాల పట్ల అప్రమత్తం

**కోహీర్ జులై 10 (జనం సాక్షి )**

మాదక ద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని నోడల్ అధికారి జాకీర్ హుస్సేన్ విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. కోహీర్ మండలంలోని దిగ్వాల్ ప్రభుత్వోన్నత పాఠశాలలో బుదవారం పోలీసుల ఆద్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అసాంఘిక శక్తులు పాఠశాల ప్రాంగణాలలోకి మాదక ద్రవ్యాలను ప్రవేశ పెట్టడానికి ప్రయత్నిస్తున్నా యన్నారు. విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు అగుపడితే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత పదవులను సాధించాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ కిష్టయ్య, హెడ్ కానిస్టేబుల్ సంజీవయ్య, కానిస్టేబుల్ తుకారాం, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ మత్స్య కృషి వలుల దినోత్సవం

**మొదటి పేజీ తరువాయి..**

సొసైటీ అధ్యక్షులు సొసైటీలోని లోటుపాట్లను సరిచేస్తూ సభ్యులకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ తుమ్మల అల్లోజి, డైరెక్టర్స్ క్యా సారపు వెంకటయ్య, అజ్జమోని నరసింహ, భీమనమోని వెంకటయ్య, ఆవుల ఈశ్వర్, గొడుగు బాలచందర్, మత్స్య శాఖ జిల్లా సహాయ అధికారి గంగారం,అధికారులు అచ్చన్న, సిబ్బంది శ్రీకాంత్ , రాహుల్, రాజ్ కుమార్ , మాతృ, సైదులు,గ్రామ సొసిటీల అధ్యక్షులు జంగయ్య, కేశవులు, రాములు, వెంకటయ్య సైదులు, వెంకటయ్య తిరుపతయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టాలి

**మానవపాడు, జూలై 10 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఉండవల్లి మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో బుధవారం గురుకుల పాఠశాల ఆవరణాన్ని,వంటగదిని పరిశీలించి విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టాలని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతూ,విద్యార్థులకు ఏప్పటికీ ఇబ్బందులు లేకుండా చూడాలని ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రిన్సిపాల్ ను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఆదేశించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థులు నిరంతరం కష్టపడి మంచిగా చదువుకొని ఉద్యోగాలు సాధించి ఉన్నత రంగంలో స్థిరపడాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గజేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ దేవాలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తాం

### కొమ్మూరికి నల్ల పోచమ్మ ఆలయ కమిటీ వినతి

**చేర్యాల జూలై 10 (జనంసాక్షి):**



నల్ల పోచమ్మ దేవాలయంకు నిధులు మంజూరు చేస్తూ దేవాలయ భూములను పరిరక్షించుటకు కృషి చేస్తానని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి తెలిపారని కమిటీ చైర్మన్ గూడెం మహేష్ తెలిపారు. హైదరాబాద్ కొమ్మూరి ప్రతాపరెడ్డి నివాసంలో దేవస్థానం కమిటీ సభ్యులందరు కలిసి శ్రీ నల్ల పోచమ్మ దేవస్థానం డెవలప్మెంట్ దేవాలయ భూమిని పరిరక్షించాలని కోరడంజరిగిందని, వారు వెంటనే స్పందించి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అదేవిధంగా జిల్లా కలెక్టర్ దృష్టికి వెంటనే తీసుకువెళ్లి ఆక్కడ ఉన్న సమస్యల ను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. వారి వెంట డైరెక్టర్స్ ఆరుట్ల వినీత్ వెంకటస్వామి జయలక్ష్మి వీరేశం తదితరులు ఉన్నారు.

## డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి సన్మానం

**కంగ్టి జులై 10 (జనం సాక్షి)**



కంగ్టి మండల కేంద్రంలో జంగి(బి ) మాజీ ఎంపీపీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు షాదుల్ సాబ్ సిడిసి చైర్మన్‌గా నియామకం అయిన సందర్భంగా పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి,పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా నాయకులు వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన సిడిసి చైర్మన్ షాదుల్ సాబ్. మరియు వారి కుమారులు ఫారూఖ్. ఆరిఫ్ కూడా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## ఉపాధ్యాయురాలికి ఘన వీడ్కోలు



**తూప్రాన్ జులై 10( జనం సాక్షి):**

ప్రతి ఉపాధ్యాయులకు వీడ్కోలు అనేది ఎప్పటికి తీపి గుర్తు గానే ఉంటుంది.సుదీర్ఘ కాలం ఓకే పాఠశాలలో పనిచేసి బదిలీ పై వెళ్తున్న మనోహరాబాద్ మండలంలోని పర్కిబండ మధిర గ్రామం తుపాకుల పల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలు మాలతి 12 సంవత్సరాలు పనిచేసి కుచారంకు బదిలీ కగా ఉపాధ్యాయురాలుకి బుధవారం విద్యార్తులు, పాఠశాల కమిటీ సభ్యులు,విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఇన్ని రోజులు తమ గ్రామ పాఠశాలలో పనిచేసి పిల్లలకు విద్య నేర్పిన మేడంకి తాము రుణపడి ఉంటామని విద్యా కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ ముత్యాలు, నాగభూషణం, కిష్టయ్య, కొమురెల్లి, సత్యనారాయణ, శ్రీశైలం పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల జోలికి విద్యార్థులు వెళ్ళద్దు

**చిన్నశంకరంపేట జులై 10 (జనం సాక్షి)**



విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి పోవద్దని,నేర వృత్తి పట్ల ఉండాలని, పాఠశాల ఉపాధ్యాయుడు బీమ్లా రాథోడ్ అధ్యక్షతన షీ టీం కళాబృందం సభ్యులు బుధవారం చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్న శంకరంపేటలో షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.అ నంతరం వారు మాట్లాడుతూ, విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ లైసెన్సు తీసుకొని వాహనాలను నడపాలని, మైనర్ విద్యార్థులు వాహనాలు నడపరాదని, ప్రతి ఒక్కరూ గ్రామాలలో అపరిచితులు ఎవరైనా కనిపిస్తే పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని సూచించారు. సెక్షన్లు మరింత తీవ్రతరంగా మారాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భీమ్లా రాథోడ్, ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రే పోచయ్య, నాగరాజు, బాలరాజు, మల్లారెడ్డి, ప్రభాకర్, కిషన్, నవీన్, తోపాటు విద్యార్థులు స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## కస్తూర్బాను సందర్శించిన సోమిరెడ్డి



**శివ్వంపేట జూలై 10 (జనంసాక్షి):**

ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆంగ్లంలోనే బోధించాలని ఓపెన్ స్కూల్స్ డైరెక్టర్ సోమిరెడ్డి సూచించారు. మండల పరిధిలోని గూడూరు గ్రామ శివారులో ఉన్న కేజీబీవీ పాఠశాలను బుధవారం సోమిరెడ్డి సందర్శించి, విద్యార్థులు జరుగుతున్న విద్యా బోధన తీరు తేన్నులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఓపెన్ స్కూల్ డైరెక్టర్ సోమిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఇంగ్లీష్ లోనే బోదించాలని, సైన్స్ ల్యాబ్ ను ఉపయోగించి విద్య బోధన చేయాలన్నారు. విద్యార్థులు దారాలంగా చదివేటట్లు తీర్చిదిద్దాలని, అందుకు అవసరమైతే లైబ్రవరి బుక్స్ ఉపయోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని, బోధన విషయంలో రాజీ పడవద్దని హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎంఈవో బుచ్చానాయక్, సీఆర్పీ రవీందర్, కస్తూరిబా బోధన సిబ్బంది తదితరులు ఉన్నారు.



## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

**కొండపాక, జూలై,10(జనం సాక్షి):**

గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి పేదలకు సేవచేయడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరుపాక శ్రీనివాస్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ బచ్చలి మహిపాల్ ముదిరాజ్ లు అన్నారు. అతిధి హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని మాత్ పల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఉచిత వైద్య శిబిరంలో గుండె, కిడ్నీ, నరాల సంబంధిత పరీక్షలు నిర్వహించి, పలువురికి మాత్రలు అందించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ గాడి చర్ల బాల్ లక్ష్మి, మాజీ సర్పంచ్ రాజలింగం, ఆశ వర్కర్ బట్టు లావణ్య, తదితరులు పాల్గొన్నారు.



## సామూహిక ఇష్ట లింగార్చనకు ఎంపీకి ఆహ్వానం

**సదాశివపేట జులై 10(జనం సాక్షి).**

పట్టణ వీరశైవ సమాజం ఆధ్వర్యంలో ఈనెల జూలై 13 నుండి21 వరకు 9 రోజులపాటు శ్రీశ్రీశ్రీ 1008 సద్గురువులు డాక్టర్ చంద్రశేఖర శివ చారి మహా స్వాముల వారిచే నిర్వహించే శివపంచాక్షరీ మహా మంత్ర కోటి జప యజ్ఞం, సామూహిక ఇష్ట లింగార్చన మరియు శ్రీ సిద్ధాంత శిఖామణి ప్రవచనామృతం కార్యక్రమంలో పాల్గొనడా నికి సంగారెడ్డి ఎంపీ రఘునందన్ రావు ఆ హ్వానం పలికారు. వీరశైవ లింగాయత్ సమా జం (చౌకీ మఠం) ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం ఆధ్వర్యంలో మటమ్ సభ్యులు ఆహ్వాన పత్రికను ఎంపీ రఘునందన్ రావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చౌకీ మఠం సభ్యులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### కనీస వేతనం రూ 26 వేలు పిఎఫ్ ఈఎస్ఐ చట్టబద్ధత సౌకర్యాలు కల్పించాలి

**మానవపాడు, జూలై 10 (జనం సాక్షి)**

జోగులంబ గద్వాల జిల్లా మానవపాడు మండల కేంద్రంలోని ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ.. కరోనా కాలంలో ప్రాణాలను, తమ ఆరోగ్యాన్ని పణంగా పెట్టి, కుటుంబాలను వదిలి ప్రజలకు సేవ చేశామని గుర్తు చేశారు. తమ సేవలను గుర్తించి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఆశలు తెలిపారు. తమకు రూ 18 వేల ఫిక్స్ జీతం అందించాలన్నారు. ఎన్ హెచ్ ఎం స్కీం కు బడ్జెట్ పెంచి, ప్రైవేటీకరణ చేయకూడదన్నారు. ఆశాలకు నష్టం కలిగించే ఎగ్జామ్స్ ను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకూడదని పేర్కొన్నారు. 45 వ ఐ ఎల్ సి సిఫరసులు అమలు



చేయాలి. ఆశాలను కార్మికులుగా గుర్తింపు చేసి కనీస వేతనం రూ 26వేల రూపాయలు పిఎఫ్, ఈఎస్ఐ, తదితర చట్టబద్ధత సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రతినెల పెన్షన్ రూ 10,000 లు పెన్షన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్తంగా ఆశ వర్కర్లకు, స్కీమ్ వర్కర్ల అందరికీ పే కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబరు కోడ్ లను రద్దు చేయాలని కోరారు. రాష్ట్రంలో 15 రోజుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ఆశ వర్కర్లు డిమాండ్ చేశారు. ఈ సమ్మె సందర్భంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పరిష్కారం కోసం ఒక కమిటీని వేస్తామని హామీనిచ్చింది, ఈ హామీలను రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని వారు కోరారు. పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు ఆరోపించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) మన దేశంలోని ఆశాలకు గ్లోబల్ లీడర్స్ అని అవార్డు కూడా ఇచ్చిందని అన్నారు. ఇంత నైపుణ్యం ఉన్న ఆశాలను మళ్లీ కొత్తగా ఎగ్జామ్ రాసి నిరూపించుకోవాలని కేంద్ర ప్రభుత్వం చెప్పడం అన్యాయం అని వారు అన్నారు. ఇప్పటికైనా మమ్మల్ని గుర్తించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల యూనియన్ సభ్యులు లత, మద్దమ్మ, పద్మావతి, శ్రీలక్ష్మి, స్వప్న,శారద,లలితమ్మ, సౌదామని, శోభారాణి, అనిషా బేగం, యశోద, తదితరులు పాల్గొన్నారు.

# భయం గుప్పెట్లో ఎస్సీ కాలనీ ప్రభుత్వ విద్యార్థుల చదువులు

## పాఠశాలను సందర్శించిన ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు



**వీపనగండ్ల జులై 10 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పెంట దిబ్బలు ఉండటం వలన దుర్వాసనతో విద్యార్థులు అనారోగ్య బారిన పడే అవకాశం ఉందని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు అన్నారు. వారు మాట్లాడుతూ... ఎస్సీ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలను బుధవారం ఉదయం సందర్శించానని పాఠశాల ఆవరణం పరిశీలిస్తే భయానక పరిస్థితి ఉందని పాఠశాల వెనుక భాగంలో ఉండడంతో విష సర్పాలు పాఠశాల లోపలికి వచ్చే అవకాశం ఉందని దీనితో విద్యార్థుల ప్రాణానికి ప్రమాదం ఉందని అన్నారు. అదేవిధంగా సర్పంచ్ పదవి కాలం ముగియడంతో ప్రత్యేక అధికారి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ పాఠశాలలను సందర్శించి అక్కడ ఉన్న చెత్తను తొలగించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా అధికారులను ఆదేశించాలని అన్నారు. రాష్ట్రంలో డెంగ్యూ వ్యాధి ఉద్యమిస్తున్న సమయంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. గతంలో ఇదే పాఠశాల సమస్యల గురించి లిజనం సాక్షిలి వార్త రాయగా అప్పటి మాజీ సర్పంచ్ వంగూరు నరసింహారెడ్డి వెంటనే చొరవ తీసుకొని గ్రామపంచాయతీ కార్యదర్శి సహాయంతో మురుగు కాలువను మరియు చెత్త చెదారం ను పారిశుద్ధ్య కార్మికుల చేత పరిశుభ్రం చేయించారు. కానీ మళ్లీ పాఠశాల ఆవరణ చుట్టు ముళ్ళ కంప చెట్లు ఏపుగా పెరగడంతో విద్యార్థులు ఇబ్బందులకు పడే అవకాశం ఉందని అన్నారు. భయం గుప్పెట్లో విద్యార్థులు చదువులు చదువుతున్నారని, అధికారుల పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదివితే ఇదేవిధంగా నిర్లక్ష్యం చేస్తారా? అని ప్రశ్నించారు. మండల కేంద్రానికి ప్రత్యేక అధికారి ఉన్నారా? లేదా? అని అన్నారు. ప్రత్యేక అధికారి వెంటనే చొరవ తీసుకొని పాఠశాల పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించాలని లేకపోతే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేపడతామని అన్నారు. పాఠశాలను సందర్శించిన వారిలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మొలకలపల్లి పరుశురాం మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు ఉన్నారు.

# కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి

### సిఐటియు యూనియన్ జిల్లా కో కన్వీనర్ గోవింద్ రాజ్

**మక్తల్ జూలై 10 (జనంసాక్షి)**

స్వాతంత్రం పూర్వం నుండే కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యజమానులకు అనుకూలంగా సవరించి కార్మికులను కట్టు బానిస సత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్లను కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిందని వాటిని వెంటనే రద్దు చేయాలని సిఐటియు నారాయణపేట జిల్లా కో కన్వీనర్ గోవింద్ రాజ్ డిమాండ్ చేశారు. బుధవారం రోజు మక్తల్ మండల కేంద్రంలోని తహాసిల్దార్ కార్యాలయం ముందు ఆశ,




అంగన్వాడిలా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశాలకు నిర్వహించబోయే ఎగ్జాము ను వెంటనే రద్దు చేయాలని కోరారు. కనీస వేతనం 25వేల రూపాయలు అమలు చేయాలని, అంగన్వాడీలకు రిటర్మెంట్ బెనిఫిట్ రెండు లక్షల రూపాయలకు పెంచాలని, అంగన్వాడి, ఆశ మధ్యాహ్నం భోజన కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితర స్కీములను రక్షించాలని, వాటికి తగిన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. బొగ్గు బ్లాక్ లను ప్రైవేట్ వారికి ఇవ్వొద్దని సింగరేణికే కేటాయించాలన్నారు. గ్రామపంచాయితీ కార్మికుల మల్టి పర్పస్ విధానం రద్దు చేయాలన్నారు. కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని గోవింద్ రాజ్ అన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడుకున్న వినతిపత్రాన్ని ఉప తహసిల్దార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి మక్తల్ మండల యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ మంజుల, డి విజయలక్ష్మి, రాధిక, గోవిందమ్మ, యశోద, సుజాత, లక్ష్మి, మణెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# యానగుందిలో పూజల్లో పాల్గొన్న ఎంపిలు, ఏమ్మెల్సీలు

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

యానగుంది పూజలో కర్ణాటక ఎంపి, ఏమ్మెల్సీలు, మంత్రులు నారాయణపేట, జిల్లా సరిహద్దులోని మాతా మాణికేశ్వరి మాణిక్యగిరి కొండపై బుదువారం మహబుబ్నగర్ ఏంపి డికే అరుణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాతా మాణికేశ్వరి ట్రస్ట్ కార్యదర్శి శివయ్య స్వామి.ట్రస్ట్ సభ్యులు క్రిష్ణ కోర్వార్లు ఏంపికి స్వాగతం పలికారు.అలాగే కర్ణటక గూల్బర్ల ఏం పి రాధక్రిష్ణఏంఏల్సీలు రాజశేఖర్ పాటిల్. జయదేవ్ గుత్తేదార్. మెడికల్ ఏజుకేషన్ మినిస్టర్ శరణ్ ప్రకాష్ పాటిల్ లు మాతా మాణికేశ్వరి మాణిక్యగిరి కోండపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ట్రస్ట్ కార్యదర్శి శివయ్య, స్వామి ట్రస్ట్ సభ్యులు క్రిష్ణ కోర్వార్లు ఏంపి, ఏమ్మెల్సీలు, మంత్రిలకు స్వాగతం పలికారు.





# అంగన్వాడి కేంద్రంలో గ్రోత్ మేళ

**చేర్యాల జులై 10 (జనంసాక్షి) :**

మండల కేంద్రంలోని పోతిరెడ్డి పల్లె గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో బుధవారం గ్రోత్ మేళ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అంగన్వాడి టీచర్లు అండాలు, ఉపేంద్రలు మాట్లాడుతూ..అప్పుడే పుట్టిన పిల్లలకు, ఐదు సంవత్సరాలలోపు ఉన్న పిల్లలకు గ్రోత్ బరువు మానిటరింగ్ నిర్వహించి వారి యొక్క పోషణ స్థాయిని గుర్తించడం జరుగుతుందని తెలిపారు. బరువు తక్కువన్న పిల్లల తల్లిదండ్రులను ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పోషణ స్థాయిని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి పల్లె రజిత, ఏఎన్ఎం రాజా రిబ్బిక, ఆశా వర్కర్లు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రంలో శునకాల స్వైర విహారం

**నాగర్ కర్నూల్ ఆర్సీ జూలై 10(జనంసాక్షి):**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శునకాల స్వైర విహారం తమ పిల్లలని ఉదయాన్నే స్కూలుకు పంపించాలని తల్లిదండ్రుల యొక్క తొందరపాటు మరియు పిల్లలు గేటు బయట స్కూలు బస్సు కోసం వేచి చూస్తున్న సమయంలో శునకాలు దాదాపుగా ఒక 15 శునకాలు రోడ్డుపై స్వైర విహారం చేస్తున్న దృశ్యం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో గల మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ వెనకాల కనిపించాయి. శునకాలు ఇష్టానుసారంగా స్వైర విహారం చేస్తున్నాయి. వెంటనే అధికారులు స్పందించి తమ పిల్లలు శునకాల బారిన పడకుండా కాపాడాలని తల్లిదండ్రులు అధికారులను కోరారు.



# చేపల ఉత్పత్తిలో రెండవ స్థానంలో భారత్

**వనపర్తి, జూలై10 (జనంసాక్షి):**

చేపలను ఉత్పత్తి చేయడంలో భారత దేశం ప్రపంచంలోనే రెండవ స్థానంలో ఉందని మత్స్య శ్శాఖ జిల్లా అధికారి లక్ష్మప్ప వెల్లడించారు. జాతీయ మత్స్య కారుల దినోత్సవాన్ని బుధవారం జిల్లా కేంద్రంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మప్ప మాట్లాడుతూ 1957 సంవత్సరంలో కృత్రిమంగా చేపలకు ఇంజక్షన్ ఇచ్చి చేప పిల్లలను ఉత్పత్తి చేసే విధానంను మొదటిసారిగా ఒరిస్సాలోని కటక్ చేప పరిశోధన కేంద్రంలో డాక్టర్ హీరలాల్ చౌదరి అనే శాస్త్రవేత్త కనుగొన్నాడని అన్నారు. దీని ఫలితంగా నేడు దేశవ్యాప్తంగా నీలి విప్లవం ద్వారా మంచినీటి చేపలు ఉత్పత్తిలో భారతదేశం ప్రపంచంలోనే ద్వితీయ స్థానాన్ని సంపాదించినదని అన్నారు. ఇందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం జూలై 10 తేదీ నాడు జాతీయ మత్స్యకారుల దినోత్సవం దేశవ్యాప్తంగా జరుపుకోవడం ఆనవాయితీగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు, జిల్లా మత్సశాఖ అధికారి లక్ష్మప్ప, ఫీల్డ్ అధికారి భరత్, జిల్లా మత్స్యకారుల చీఫ్ ప్రమోటర్ బాలరాజ్ మరియు సహకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చిత్రపటానికి లాయర్ల పాలాభిషేకం

### కోర్టు ఏర్పాటుపై బాణాసంచా కాల్చి సంతోషం వ్యక్తం

**మఖ్తల్ జూలై 10 (జనంసాక్షి)**

మఖ్తల్ పట్టణానికి ఎట్టకేలకు కోర్టు ఏర్పాటు అయినట్లు జీవో విడుదల కావడంతో లాయర్లు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బుధవారం స్థానిక అంబేద్కర్ చౌక్ లో మఖ్తల్ లాయర్లు తొలుత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత మఖ్తల్ లో కోర్టు ఏర్పాటు కోసం కృషి చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మఖ్తల్ లో కోర్టు ఏర్పాటు దశాబ్దాల కల అని, మఖ్తల్ వాసులు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లాయర్లు దత్తాత్రేయ, సూర్య ప్రకాష్, సురేందర్, రామ్మోహన్, నరేందర్ సాగర్, రంకుల ఆనంద్, రవికుమార్ గౌడ్, భాస్కర్ గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## హాస్టళ్లను తనిఖీ చేసిన బిసి సంక్షేమ అధికారి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణ్ పేట పట్టణంలోని బిసి బాలికల, బాలుర కళాశాల వసతి గృహాలను జిల్లా బిసి అభివృద్ధి అధికారి కృష్ణమాచారి బుధవారం తనిఖీ చేశారు వసతి గృహ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి విద్యార్థులతో కలిసి బోజనము చేశారు.అనంతరం విద్యార్థినులకు నోట్ బుక్కులు, రికార్డ్ బుక్కులు పంపిణీ చేశారు విద్యార్థినులతో మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సరిగ్గా సద్వినియోగం చేసుకొని కాలాన్ని వృదా చేయకుండా మంచిగా చదువుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ మసూద్, రేణుక ,సిబ్బంది పాల్గొన్నారు

## బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి

**పటాన్చెరువు జులై10(జనంసాక్షి)**



సీఐటీయూ పాశమైలారం క్లస్టర్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నాడు డిమాండ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు శాంతకుమార్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక చర్యలను పూనుకుంటున్నారని, వాటినీ విడనాడాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలన్నీ పరిష్కరించాలని అన్నారు లేబర్ కోరిన రద్దు చేయాలని కనీస వేతనం రివయర్ వే నిర్ణయించాలని, ప్రైవేట్ విధానం ఉపసంహరించాలని, నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని, కార్మిక సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంకా వి ఎస్ రాజు, ప్రధాన కార్యదర్శి సంతోష్, పార్లే రోషన్, ఇంజలో సీనర్జీ హరినాథ్ మరియు సిఐటియు నాయకులు ఏడుకొండలు, తలారి శ్రీనివాసు, నాగప్రసాద్, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఆర్థిక భరోసా ఎక్కడ?

### గెలిచి ఏడు మాసాలు దాటిన ఆరు పథకాల జాడేది

**మల్దకల్ జులై 10 (జనంసాక్షి)**



తెలంగాణలో ఆరు పథకాలు అమలు చేస్తామని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలిచి ఏడు మాసాలైనా అమలుకు నోచుకోవడం లేదని స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయులు గౌడ్ అన్నారు. బుధవారం మల్దకల్ మండలం కుర్తి రావులచెరువు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు గద్వాల్ నియోజకవర్గంలోని గట్టు, మల్దకల్ మండలాలలో రైతులకు కార్యకర్తలకు భరోసా ఇచ్చే విధంగా బిఆర్ఎస్ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకుడు పటేల్ జనార్దన్ రెడ్డి ఇంటిలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం భూటాకపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని వారి చేతనైతే ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రైతులు ప్రజలు ఆవేదనలో ఉన్నారని ఓటు వేసి గెలిపించిన పార్టీ హామీలు అమలు చేయనందున ఇబ్బందుల్లో ఉన్నారని తెలిపారు. వానాకాలం గడిచిపోతున్న రైతు భరోసా రైతులకు ఇవ్వలేదన్నారు. మహిళలకు రూ .2500 ఆర్థిక సహాయం ఎక్కడుందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి విద్యుత్ కోతలు తప్పడం లేదని, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి త్రాగునీరు అందడం లేదన్నారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండగా నిలిచిందని అన్నారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నీ ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే పార్టీని, కార్యకర్తలను నట్టేట ముంచి కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఆరోపించారు. పనుల కోసం, పదవులు కాపాడటం కోసం పార్టీలు మారే వారిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. నేడు రాష్ట్రంలో రైతులు నిరుద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆగ్రహంతో ఉన్నారని రెండు లక్షల ఉద్యోగాల భర్తీ ఎక్కడ అన్నారు. గద్వాల్ నియోజకవర్గంలో ప్రజలకు కార్యకర్తలకు భరోసా ఇచ్చేందుకు అన్ని గ్రామాలు పర్యటిస్తామని తెలిపారు. ఈ వారంలో మాజీ మంత్రి కేటీఆర్, హరీష్ రావులు పర్యటించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని తెలిపారు.సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో ఉమ్మడి జిల్లాలోని 12 స్థానాలు కాంగ్రెస్ గెలుచుకోగా రెండు స్థానాలలో బిఆర్ఎస్ గెలిచిందని అందులో గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. కార్యకర్తల కృషి పార్టీ అండతో గెలిచి ఇతర పార్టీలోకి వెళ్లడం పార్టీకి ద్రోహం చేసినట్లేనని అన్నారు. ఎవరు ఏ పార్టీకి వెళ్లిన నడిగడ్డలో గులాబీ పార్టీ శాశ్వతంగా ఉంటుందని తెలిపారు. తామయ్యే గ్రామానికి వెళ్ళిన ప్రజల నుండి ఆదరణ తగ్గలేదని ఆయన తెలిపారు. మీ వెంటే మేముంటామని కార్యకర్తలు ప్రజలు హామీ ఇచ్చారని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికలలో నడిగడ్డలో మళ్లీ బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు పటేల్ జనార్దన్ రెడ్డి, బాసు హనుమంతు,ఆర్ కిషోర్, అంగడి బస్వరాజ్, బిఆర్ఎస్వి నాయకులు కురువ పల్లయ్య, మోనేష్, టవర్ మక్బూల్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పానపల్లిలో మాజీ ఎంపీటీసీలను సన్మానించిన మాజీ మంత్రి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

ఇటీవల పదవి కాలం ముగిసిన ఎంపీటీసీలను మహబూబ్ నగర్ మండలంలోని అప్పనపల్లి లో మంగళవారం మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవ చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రతిపక్షాలపై లేనిపోని తప్పుడు ఆరోపణలు చేస్తూ కాలయాపన చేస్తుందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, తగిన సమయంలో సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులను ప్రారంభిస్తే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆ పనులను ఆపివేసిందని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులను పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో మాత్రమే పార్టీలని, ఎన్నికల ముగిశాక పార్టీలకతీతంగా అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సం స్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మాజీ ఎంపీపీ సుధాశ్రీ, పార్టీ



మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు రాఘవేందర్ గౌడ్, రాజేశ్వర్ రెడ్డి, ఆంజనేయులు, లక్ష్మా రెడ్డి, అల్లాఉద్దీన్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## సిఎస్‌సి విద్యార్థులకు పైథాన్ ఆవశ్యకతపై శిక్షణ

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో 'పైథాన్ ఆవశ్యకత గురించి బుధవారం నుండి టాస్క్ ఆధ్వర్యంలో 3 రోజుల పాటు సిఎస్‌సి విభాగానికి చెందిన 100 మంది విద్యార్థులకు శిక్షణ కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు టాస్క్ శిక్షకులు బి. భాను ప్రదీప్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణలో పైథాన్ యొక్క ప్రాథమిక అంశాలు మరియు పైథాన్ యొక్క అప్లికేషన్స్ వివరించడం జరిగిందన్నారు. పైథాన్ ప్రోగ్రామింగ్ మెషిన్ లేర్నింగ్ టెస్టింగ్ విభాగంలో ఉపయోగించటముతో పాటు నుతన సాఫ్ట్వేర్ రూపొందించడంలో ఉపయోగిస్తారని ఆయన తెలిపారు .విద్యార్థులు ఈ శిక్షణలో భాగంగా కంప్యూటర్ ల్యాబ్లో ప్రోగ్రామ్స్ తయారు చేశారు. కంప్యూటర్ ల్యాబ్‌లో పైథాన్ అప్లికేషన్స్ వారు స్వయంగా రూపొందించారు.శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికేట్ ప్రధానము చేశారు.దీని వలన విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలలో ఎంతో ఉపయోగ పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుజీవన్ కుమార్, ప్లేస్ మెంట్ అధికారి డాక్టర్ గురు రాఘవేంద్ర రెడ్డి, కార్యక్రమ కో – ఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండాపూర్ మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం

**కొండాపూర్ 10 (జనంసాక్షి)**



మండల ప్రజా పరిషత్ మండల ప్రత్యేక అధికారి మండల స్థాయి అధికారులతో పంచాయతీ కార్యదర్శులు జాతీయ ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించినారు ఇట్టి సమావేశంలో వివిధ అంశాలపై చర్చించారు. గ్రామపంచాయతీ లో శానిటేషన్ పనులు సక్రమంగా నిర్వహించాలని దోమల నిర్మూలన కొరకు నీరు నిల్వ లేకుండా చూడాలని ఆయిల్ బాల్స్ ఉపయోగించాలని పంచాయతీ కార్యదర్శిలకు ఆదేశించారు సీజనల్ వ్యాధులు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు సూచన చేయుటకు సత్వర వైద్య సేవలు అందించవలసిందిగా వైద్య సిబ్బందికి సూచించారు. ఫిట్టింగ్ ప్లాంటింగ్ టార్గెట్ ను త్వరగా పూర్తి చేయాలని ఈజీఎస్ సిబ్బందికి ఆదేశించినారు. సంక్షేమ హాస్టల్ ఉన్న గ్రామ పంచాయతీలు కార్యదర్శులు వాటిని సందర్శించి పారిశుద్ధ్య కార్యక్రమం చేయాలని విద్యార్థులకు ఇచ్చే ఆహారం పరిశీలించాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీలో క్రమం తప్పకుండా మిషన్ భగీరథ నీటిని సరాపర చేయాలని మంచినీటి ట్యాంకులను శుభ్రపరచాలని పైప్ లైన్ లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు, ఏపిఎం, ఐకెపి మండలంలో స్త్రీ శక్తి సంఘాల వివరాలు తెలియపరచగా వాటిని బలోపేతం చేయుటకు సూచనలు చేశారు. ఈ అంశాలను సంబంధిత అధికారులకు మండల ప్రత్యేక అధికారి ప్రసాద్ ఆదేశాలు జారి చేశారు.